***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-30-9, Akulavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 13 జూన్, 2023.**

## విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సు

ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పేరుతో దొడ్డిదారిన ప్రజల కళ్ళుగప్పి విద్యుత్ వినియోగదారులపై పెద్ద ఎత్తున భారాలను వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసించాలని 10 వామపక్ష పార్టీలు రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నాయి. విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా ఈ నెల 18న విజయవాడలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించాలని నిన్న (12) విజయవాడ సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయంలో జరిగిన 10 వామపక్ష పార్టీల సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షత వహించారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ యత్నాలు విరమించుకోవాలి

సమావేశం విద్యుత్ ఛార్జీల పెంపుదలతోపాటు విశాఖ స్టీల్‌ప్లాంటు ప్రయివేటీకరణకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర వ్యాపితంగా ప్రజలు, కార్మికులు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తుంటే ఏమాత్రం లెక్కజేయకుండా విశాఖ ఉక్కుకు చెందిన 25 ఎకరాల్లోని 588 క్వార్టర్స్, 84 ఇళ్ళను అమ్మకానికి పెడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరం. ఈ ఆలోచనను తక్షణం ఉపసంహరించుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటు సభ్యులకు వినతిపత్రాలు ఇవ్వడంతోపాటు వామపక్షాల ఆధ్వర్యంలో ప్రతినిధివర్గం ఢిల్లీకి వెళ్ళాలని నిర్ణయించింది.

సమావేశంలో వి.శ్రీనివాసరావు, వై.వెంకటేశ్వరరావు – సిపిఐ(యం), కె.రామకృష్ణ, జల్లి విల్సన్ – సిపిఐ, పి.ప్రసాద్, పోలారి – సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ, ఎన్.మూర్తి, రాందేవ్ – సిపిఐ(యంఎల్) లిబరేషన్, కాటం నాగభూషణం, ఖాదర్ బాషా – యంసిపిఐ(యు), జాస్తి కిషోర్‌బాబు – సిపిఐ(యంఎల్), రామకృష్ణ – సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ, సుధీర్ – ఎస్‌యుసిఐ(సి) పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొనలేకపోయిన ఆర్ఎస్‌పి, ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీలు సమావేశం తీసుకున్న నిర్ణయాలకు మద్దతు ప్రకటించారు.

సమావేశం తొలుత ఇటీవల మరణించిన ప్రముఖ రచయిత, కవి కేతు విశ్వనాథరెడ్డికి, రైలు ప్రమాదంలో మరణించిన వందలాది మంది ప్రజలకు సంతాపం ప్రకటించింది.

J. Jayaram

**(జె.జయరాం)**
సిపిఐ(ఎం) రాష్ట్ర ఆఫీసు కార్యదర్శి
వామపక్ష పార్టీల తరపున